11-02-2025
మంగళవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 148 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## ట్రంప్ మరో బాంబ్



✍ జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తాను చెప్పినట్లే, అమెరికాలోకి వస్తున్న ఉత్పత్తులపై సుంకాలను (దిగుమతి సుంకాలు) పెంచేస్తున్నారు. తాజా, అమెరికాలోకి దిగుమతి చేసుకునే ఉక్కు & అల్యూమినియంపై 25 శాతం సుంకాన్ని ఆయన ప్రకటించారు. డొనాల్డ్ ట్రంప్ ప్రకటన వెంటనే అమల్లోకి రాలేదు, కానీ ఒకటి లేదా రెండు రోజుల్లో ఇది అమల్లోకి వస్తుంది. ఆదివారం న్యూ ఓర్లీన్స్‌లోని ఎయిర్ ఫోర్స్ వన్‌లో మీడియా ముందు అమెరికా అధ్యక్షుడు ఈ ప్రకటన చేశారు. ఇది ప్రపంచంలోని అన్ని దేశాలకు వర్తిస్తుందని ట్రంప్ అన్నారు. అంటే, భారత్

...మిగతాది 2 లో

## ఢిల్లీ సీఎం ఎవరు..?



✍ జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:

నెంబర్ వన్ పర్వేష్ సింగ్ వర్మ. ఢిల్లీ సీఎం రేసులో ఈయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ. ఆయన వరుసగా రెండు సార్లు పశ్చిమ ఢిల్లీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయన 5.78 లక్షల ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఇది ఢిల్లీ చరిత్రలో అతిపెద్ద విజయం. ఈసారి న్యూఢిల్లీ అసెంబ్లీ సీటులో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను 4,099 ఓట్ల తేడాతో ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలిచారు పర్వేష్ వర్మ. ఇక పర్వేష్‌కు బాల్యం నుంచి RSSతో అనుబంధం ఉంది. ఇప్పటివరకు జరిగిన

...మిగతాది 2 లో

## పాపం.. బండ్లగణేష్..



✍ జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 10:

బండ్ల గణేష్ ఈ పేరుతో పరిచయం అక్కర్లేదు. ఆయన స్పీచులు, మాటలు, పంచ్‌లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిన విషయమే. తను స్టేజ్ ఎక్కితే చాలు పూనకాలు వచ్చేస్తాయి. తన చేతికి మైక్ దొరికితే పంచుల వర్షం కురిపిస్తుంటారు. ఇక సోషల్ మీడియాలో

...మిగతాది 2 లో



# పిల్లలను ఆలోచనలకు తగ్గట్టుగా ఎదగనివ్వాలి

తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

✍ జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:

ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారమీరు ప్రధానమంత్రి కాకపోతే, మంత్రి అయితే, ఏ శాఖను ఎంచుకుంటారు? అని విద్యార్థులు అడిగిన ప్రశ్నకు మోదీ సమాధానం ఇచ్చారు. "నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు.మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు.ఈ సంవత్సరం 'పరీక్ష పే చర్చ' ఢిల్లీలోని సుందర్ నర్సరీలో నిర్వహించారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం. పరీక్షల్లో సమయ వినియోగం ప్రాముఖ్యతను ప్రధానమంత్రి మోదీ నొక్కి చెప్పారు. విద్యార్థులు దీని కోసం ముందుగానే ప్లాన్ చేసుకోవాలని, వారు ఆనందించే అంశాలపై మాత్రమే దృష్టి పెట్టడం కంటే సవాలుతో కూడిన అంశాలకు ఎక్కువ సమయం కేటాయించాలని ఆయన సూచించారు. కేవలం సలహాలే కాకుండా విద్యార్థుల ప్రత్యేక బలాలను గుర్తించి, ప్రోత్సహించాలని ప్రధానమంత్రి విద్యావేత్తలకు సూచించారు. విద్యార్థులు విలువైనవారని, అర్థం చేసుకున్నారని భావించే

...మిగతాది 2 లో



# ఏపీలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్

### భారీగా పెరిగిన మద్యం ధరలు

ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లిక్కర్ ధరలు 15 శాతం పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో మందుబాబులకు ఎక్సైజ్ శాఖ గట్టి షాక్ ఇచ్చింది. మద్యం ధరలను సవరిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. 15 శాతం మేర మద్యం ధరలు పెంచుతూ ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఇండియన్ మేడ్, ఫారిన్ లిక్కర్, బీర్లు... ఇలా మూడు కేటగిరీల్లో మద్యం సరఫరా చేస్తున్నారు. ప్రైవేట్ మద్యం పాలసీ ప్రకారం అమ్మకాలపై దుకాణదారులకు 14.5 శాతం మార్జిన్ చేస్తున్నారు. ఈ మార్జిన్ సరిపోవడంలేదని దుకాణదారులు ఆందోళన చేయడంతో...కమిషన్ 14.5 నుంచి 20 శాతం పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అన్ని కేటగిరీల్లో మద్యం ధరలను 15 శాతం పెంచుతూ ఎక్సైజ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన చేసింది.

**15 శాతం మేర పెంపు**

201924 ఎక్సైజ్ విధానాలను కూటమి ప్రభుత్వం సమీక్షించింది. లిక్కర్ పాలసీకి సంబంధించి వే ఫార్వర్డ్‌ను ఎక్సైజ్ శాఖ సిద్ధం చేసింది. మద్యం ధరలు, రిటైల్ వాణిజ్యం, పన్నులపై కొత్త ఎక్సైజ్ పాలసీ ముసాయిదా కోసం కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో కేబినెట్ సబ్ కమిటీ తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించింది. రిటైల్ వ్యాపారం, మద్యం ధరలు, పన్నులపై కొత్త ఎక్సైజ్ విధానాన్ని ఆమోదించడంతో... తాజాగా మద్యం ధరలను 15 శాతం పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.





# బ్లాక్ మార్కెట్ పై ఉక్కుపాదం

- ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.
- హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించాలని ఆదేశించారు.

✍ జయభేరి, హైదరాబాద్ :

ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకను అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడితే

...మిగతాది 2 లో

# స్థానిక సంస్థల ఎన్నికలపై కేసీఆర్ దృష్టి




✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది సీఎం రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణ పైన ఫోకస్ చేసారు. అటు ఎన్నికల సంఘం ఈ ఎన్నికల పై కసరత్తు చేస్తోంది. ఇటు ఇదే సమయంలో కేసీఆర్ అలర్ట్ అయ్యారు. రాజకీయంగా తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ బహిరంగ సభల ద్వారా తిరిగి ప్రజా క్షేత్రంలోకి వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా రెండు సభలకు నిర్ణయించారు. రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా కేసీఆర్ సమరానికి సిద్ధం అవుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

...మిగతాది 2 లో

# ఇక దేశంలో బీజేపీయేనా..

jayabheridaily.com

ప్రభాత జయభేరి

# ఇక దేశంలో బీజేపీయేనా..

దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజీపీ తన హవాను కొనసాగిస్తుంది.



ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాధుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది.

అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది.

**నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది.**

అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి దిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలసి విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు.

ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాళ్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి.

ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది. అంటే ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి కూడా 8 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి. ఇక మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లోని పశ్చిమబెంగాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌పై బీజేపీ కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇందుకు ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. తర్వాత మిగిలిన నాలుగు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. మొత్తంగా బీజేపీ దూకుడు చూస్తుంటే దేశం మొత్తం కాషాయ మయం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈమేరకు విస్తరణకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇక విపక్షాల అనైక్యత బీజేపీకి కలిసి వస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఇతర ఫ్రంటులను కూల్చేది. లేదంటే తమ చెప్పు చేతల్లో పెట్టుకునేది. ఇప్పుడు బీజేపీ ఎన్డీఏయేతర రాష్ట్రాలను ఇలాగే కబ్జా చేస్తోంది.



## ఎమ్మెల్యేల అనర్హత కేసు మరోసారి సుప్రీం కీలక వ్యాఖ్యలు

జయభేరి, న్యూఢిల్లీ :

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టులో సోమవారం జరిగిన విచారణ వాయిదా పడింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకటరావు సహా ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లతో కలిపి కేసు విచారణ జరిగింది. జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. రీజనబుల్ టైమ్ అంటే ఏంటి? అని మరోసారి సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. పది నెలలు అనేది రీజనబుల్ టైం కాదు అని ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది సుప్రీం కోర్టు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.

విచారణ సమయంలో రీజినబుల్ టైం అంటే ఏంటి.. పది నెలలు రీజనబుల్ టైం కాదని ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి కూడా కేసు విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆర్యంనామసుందరం వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కేసీఆర్ దృష్టి

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కేసీఆర్ కేవలం పార్లమెంట్ ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి వచ్చారు. విపక్ష నేత అసెంబ్లీ సమావేశానికి ఒక్క సారి మాత్రమే హాజరయ్యారు. పార్టీ నేతలతో అప్పుడప్పుడూ భేటీ అవుతున్నారు. కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం కావటం పైన సీఎం రేవంత్ మంత్రులు పలు సందర్భాల్లో విమర్శలు చేసారు. అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేయాలని సూచించారు. ఇక, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. ఈ సమయంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

**బీసీ రైతాంగం అంశాలపై:**

తాను మౌనంగా ఉంటూనే గంభీరంగా పరిస్థితులు గమనిస్తున్నానని తాజాగా పార్టీ నేతల భేటీలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజల్లో ప్రభుత్వం పైన వ్యతిరేక పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా కుల గణన గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. అటు రైతు రుణమాఫీ అమలు తో పాటుగా రైతు భరోసా అమలు చేస్తున్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. బీసీ గణన పైన ఢిల్లీ నేతలను ఆహ్వానించి భారీ సభకు ప్లాన్ చేసింది. ఈ సమయంలో కేసీఆర్ సైతం బీసీ రైతు అంశాల పైన రెండు భారీ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందు కోసం వేదికలను ఖరారు చేసారు. ఈ సభల ద్వారా తిరిగి ప్రజా క్షేత్రంలోకి రావాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేటీఆర్ పార్టీ నేతలకు స్పష్టత ఇచ్చారు. కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే కొట్టేంత కోపం మీద ఉన్నారని తనదైన శైలిలో విమర్శలు చేశారు. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ కార్యకర్తలను ఉత్తేజ పరిచే ప్రయత్నమూ చేశారు. ఆ నేపథ్యంలోనే పార్టీకి పట్టు కొమ్మ లాంటి ఉత్తర తెలంగాణలో జరుగతున్న టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేక తను క్యాష్ చేసుకునే అవకాశాన్ని మాత్రం వదిలేస్తున్నారట.

**రెండు సభ వేదికలుగా:**

కామారెడ్డి వేదికగా బీసీ గర్జన, గజ్వేల్ వేదికగా రైతు గర్జన నిర్వహించాలని నిర్ణయించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రత్యేకించి 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని పార్టీ నేతలు నిర్ణయించారు. రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు పైనే ప్రధానంగా ఈ సభ ద్వారా కేసీఆర్ ప్రశ్నించనున్నారు. అదే విధంగా కామారెడ్డిలో కాంగ్రెస్ గతంలో నిర్వహించిన సభ ప్రదేశంలోనే తాము భారీ సభ ఏర్పాటు చేసి బీసీలకు ఇచ్చిన హామీలు కులగణనలో చోటు చేసుకున్న లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. అటు బీజేపీ సైతం ఇదే అంశం పైన ప్రజల్లోకి వెళ్లేలా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తోంది. దీంతో తెలంగాణలో మళ్లీ రాజకీయంగా కీలక పరిణామాలు మూడు పార్టీల సమరం హోరా హోరీగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

## బ్లాక్ మార్కెట్ పై ఉక్కుపాదం

ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు.

**అక్రమ రవాణాపై కఠిన చర్యలు**

ఇసుక అక్రమ రవాణా విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని చెబుతూ అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని, విధి నిర్వహణలో పర్మనెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలంటూ సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. అందుకు జిల్లాల వారిగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి.

**48 గంటల్లో డెలివరీ**

"ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలి. ప్రతి రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలి. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ప్రాంతాల వారిగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా వ్యవస్థ ఏర్పడాలి" సీఎం రేవంత్ రెడ్డి

**ఆన్ లైన్ బుకింగ్ లో మార్పులు**

'ఇసుక రవాణాలో సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరిష్కారం జరగాలి. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు జరగాలి. ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలి' సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

## పిల్లలను ఆలోచనలకు

వాతావరణాన్ని వాలికి కల్పించాలని మోదీ నొక్కి చెప్పారు. పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూనే పరీక్షలకు సిద్ధం కావడం కంటే జ్ఞానం పొందడంపై దృష్టి పెట్టాలని ప్రధాని, విద్యార్థులను ప్రోత్సహించారు. తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ.. పిల్లలు తమ ఆసక్తులను అన్వేషించడానికి స్వేచ్ఛను అనుమతించాల్సిన అవసరాన్ని చెప్పారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకూడదని, అభిరుచులను కొనసాగించడానికి సమయం వెచ్చించాలని, ఇది మొత్తం అభివృద్ధిని పెంచుతుందని ఆయన నొక్కి చెప్పారు. క్రికెట్ నుండి ప్రేరణ పొంది, ప్రధానమంత్రి మోదీ, విద్యార్థులు బాహ్య ఒత్తిడి కంటే చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. జనసమూహ శబ్దం మధ్య బ్యాట్స్‌మన్ బంతిపై దృష్టి సారించినట్లే, విద్యార్థులు ఒత్తిడి గురించి చింతించకుండా నేర్చుకోవడంపైనే దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రాముఖ్యతను కూడా ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. అనారోగ్యాన్ని నివారించడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే సరిపోదని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. సరైన నిద్ర, సమతుల్య ఆహారం మొత్తం శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనవని సూచించారు. ఇదే కార్యక్రమంలో కేరళ నుంచి వచ్చిన ఆకాంన్ష అనే విద్యార్థి ప్రధానిని హిందీలో పలకరించారు. ఇంత బాగా హిందీ ఎలా నేర్చుకుంటావని అడిగిన మోదీ ప్రశ్నకు సమాధానంగా.. తనకు హిందీ అంటే చాలా ఇష్టమని, తానొక కవిత కూడా రాశానని చెప్పారు. మీరు ప్రధాని కాకపోయుంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి, ప్రదానిని అడగ్గా.. తనకు నైపుణ్యాభివృద్ధి అంటే ఆసక్తి అని మోదీ చెప్పారు.

## ట్రంప్ మరో బాంబ్

అమెరికాకు ఎగుమతి చేసే ఉక్కు & అల్యూమినియం ఉత్పత్తులపైనా ఈ ప్రభావం ఉంటుంది.అమెరికాలోకి దిగుమతి చేసుకునే ఉక్కు & అల్యూమినియంపై 25 శాతం సుంకానికి సంబంధించిన అధికారిక ప్రకటన, అమెరికా కాలమానం ప్రకారం సోమవారం, ఫిబ్రవరి 10న వెలువడుతుంది. ఆ తర్వాత, ఇది ఒకటి లేదా రెండు రోజుల్లో అమలులోకి వస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని రోజులకే, డోనాల్డ్ ట్రంప్, అమెరికాతో వ్యాపారం చేసే దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షిస్తానని, అందరినీ ఓ పట్టు పడతానని వార్నింగ్ ఇచ్చారు. అలాగే, అమెరికా విధానాలకు సహకరించని దేశాల దిగుమతులపై సుంకాలు పెంచుతానని హెచ్చరించారు. కొన్ని రోజుల ముందు, చైనా, కెనడా & మెక్సికో నుంచి దిగుమతులపై భారీ సుంకాలను విధించడం ద్వారా ట్రంప్ తన ఉద్దేశాన్ని చాలా స్పష్టంగా వ్యక్తం చేశారు. సుంకాల యుద్ధం శ్రేణిలో ఇది ట్రంప్ చేసిన రెండో దాడి అనుకోవాలి. రెండో దాడిలో, అన్ని దేశాల నుంచి లోహ దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా అన్ని దేశాలను కలిపి ట్రంప్ దెబ్బకొట్టారు.లోహ దిగుమతులపై సుంకాలు పెంచుతూ డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచాన్ని కచ్చితంగా ఆశ్చర్యపరచదు. ఎందుకంటే, ట్రంప్ వైఖరి అదే. ఎన్నికల ప్రచార సమయంలోనూ సుంకాల యుద్ధం గురించి ట్రంప్ పదేపదే చెప్పారు. ఇప్పుడు ఆ మాటలు నిజం చేసి చూపిస్తున్నారు. అయితే, లోహ దిగుమతులపై సుంకాలు పెంచడం వెనుక ఉన్న తర్కాన్ని కూడా ట్రంప్ వెల్లడించారు. అమెరికన్ పరిశ్రమలను రక్షించడం & వాణిజ్య సమతుల్యతను మెరుగుపరచడమే తన ఉద్దేశ్యం అని ట్రంప్ చెబుతున్నారు. మీడియా నివేదికల ప్రకారం, ఇది అదనపు లోహ సుంకాల కిందకు వస్తుంది, ఈ వారం చివరి నాటికి పూర్తి స్పష్టత వస్తుంది. పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య యుద్ధం ముప్పు పైకి వ్యక్తం చేయకున్నా, అమెరికా అధ్యక్షుడి చర్యతో ప్రపంచ దేశాలు లోలోన మండిపడుతున్నాయి. ట్రంప్ దూకుడు ప్రపంచ వ్యాపార నాయకుల ఆందోళనలను మరింత తీవ్రంగా మార్చింది. అమెరికా లోహ దిగుమతులపై సుంకాలను ప్రకటించడంతో, కొన్ని ప్రధాన దేశాలు ప్రతీకార దాడిని తప్పక ప్రారంభిస్తాయి. ఈ కారణంగా, ప్రపంచంలో వాణిజ్య యుద్ధం తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు భయపడుతున్నారు.

## ఢిల్లీ సీఎం ఎవరు..?

అన్ని ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన పర్వేష్‌వర్మను ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రైతు ఉద్యమాన్ని నీరుగార్చేందుకు బీజేపీ ప్రయత్నించవచ్చనే వాదన వినిపిస్తోంది. ఇక పశ్చిమ యూపీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అత్యంత బలమైన జాట్ సామాజిక వర్గానికి చెందిన నేత పర్వేష్. ఈయనను సీఎం చేస్తే...ఆయా రాష్ట్రాల్లోని జాట్ సామాజిక వర్గాన్ని బీజేపీ తనవైపునకు తిప్పుకునే చాన్స్ ఉంటుంది. ఇక గెలిచిన వెంటనే అమిత్ షాను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు పర్వేష్. ఇది కూడా ఆయనకు కలిసివచ్చే అంశమే. ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న రెండో పేరు సతీష్ ఉపాధ్యాయ్. ఢిల్లీ బీజేపీ ప్రెసిడెంట్‌గా చేసిన అనుభవం ఈయనకు ఉంది. ఈయన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన నేత. ప్రస్తుతం ఎన్డీఎంసి వైస్ చైర్మన్‌గా ఉన్నారు. పరిపాలనా అనుభవం కూడా ఉంది. పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉంది. ఢిల్లీలో 12 నుంచి 14 శాతం బ్రాహ్మణులు ఉంటారు కాబట్టి... ఈయన పేరు కూడా అధిష్టానం పరిశీలనలో ఉంది.ఇక ఈ రేసులో వినిపిస్తున్న మూడో పేరు ఆశీష్ సూద్. ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీకి పంజాబీ ఫేస్ ఈయన. పార్టీలో పంజాబీలకు ఈయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ప్రస్తుతం గోవా ఇన్‌చార్జ్, జమ్మూ కాశ్మీర్ సహఇన్‌చార్జ్‌గా ఉన్నారు. కేంద్ర నాయకులతో సన్నిహిత సంబంధాలున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కూడా పనిచేశారురేసులో నెంబర్ 4...జితేంద్ర మహాజన్. వైశ్య సామాజికవర్గానికి చెందిన నేత. ఈయనకు RSSతో సత్సంబంధాలున్నాయి.ఇక ఈ రేసులో వినిపిస్తున్న ఐదో పేరు విజేందర్ గుప్తాది. వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఈయన, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హవా ఉన్నప్పటికీ, ఈయన గెలిచారు.ఇక ఢిల్లీ సీఎం రేసులో మంజీందర్ సింగ్ సిర్సా పేరు కూడా వినిపిస్తోంది. 2013, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో శిరోమణి అకాలీదళ్ టికెట్‌పై విజయం సాధించారు. తర్వాత రాజౌరి గార్డెన్ నుండి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2021లో శిరోమణి అకాలీదళ్‌ను వీడి బీజేపీలో చేరారు. ఢిల్లీలోని సిక్కు సమాజానికి అండగా నిలిచారు. మంజీందర్ సింగ్ సిర్సాకు సీఎంగా అవకాశం ఇస్తే...పంజాబ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు బీజేపీకి అవకాశం దక్కుతుంది. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి.

## పాపం.. బండ్లగణేష్..

అప్పుడప్పుడు కౌంటర్లు వేస్తుంటారు. ఆడియో కాల్ లీక్‌లతో కాంట్రవర్సీల్లో ఇరుకుతుంటారు. ఇక కొన్ని సార్లు ట్విట్టర్లో తన బాధను, ఆవేదనను వ్యక్తం చేస్తుంటారు. ఒక్కోసారి బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు, పెట్టిన ట్వీట్లు సంచలనంగా మారిపోయి.. వివాదాలకు కారణం అవుతుంటాయి. అయినా ఆయన తగ్గేదేలే అంటారు. ముఖ్యంగా అప్పట్లో ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లో ఎంతటి చర్చనీయాంశంగా మారిపోయాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇదే విషయాన్ని ఆయన సరిలేరు మీకెవ్వరు సినిమాలో సందర్భానుసారం వచ్చే డైలాగులో కూడా చెప్పుకొచ్చారుటైం బాలేకపోతే తాడే పామై కరొవచ్చు అనే సామెత బండ్ల గణేష్ కు కరెక్టుగా సరిపోతుంది. మన టైం నడిచినప్పుడు శత్రువు కూడా శభాష్ అని పొగుడుతుంటారు. అదే టైం బ్యాడ్ అయితే నిక్కరు వేసుకోవడం రానోడు కూడా సూటూ బూటూ ఎలా వేసుకోవాలో క్లాసులు పీకుతుంటారు. ఆ మధ్య 'గేమ్ ఛేంజర్' సినిమా సంక్రాంతికి రిలీజ్ అయి డిజాస్టర్ కావడంతో డైరెక్టర్ శంకర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి.. కీ ప్యాడ్ ఫోన్ నుంచి యాపిల్ 16వ వెర్షన్‌లోకి వచ్చేశామన్నారు.. ఫోన్ అప్డేట్ కాకపోతేనే అప్ డేట్ కాలేదని తెగ ఫీల్ అయిపోతాం. మనిషి అప్డేట్ కాకపోతే ఎట్టా.. 20 సంవత్సరాల ముందు నోకియా వాడాను.. నాకు అదే సెంటిమెంట్.. అది బ్లాక్ బస్టర్ ఫోన్ అంటే కుదరదు. ప్రతి మనిషి.. ప్రతి హీరో.. ప్రతి డైరెక్టర్.. ప్రతి నిర్మాత అప్డేట్ కావాల్సిందే అంటూ కామెంట్ చేశారు. అవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయిమరో సందర్భంలో జీవితంలో ఎవరిని నమ్మొద్దు మిమ్మలను మీరే నమ్ముకోవాలని సూచించారు. ఎవరి దగ్గర నుంచైనా సాయం ఆశిస్తే బిచ్చగాల్లలా చూస్తారంటూ సూక్తి వాక్యాలు కూడా చెప్పారు. కొన్నాళ్లుగా బండ్ల గణేష్ అయితే ఇకపై పూర్తిగా సినిమాల మీదే తన ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారు. రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. తాజాగా ఆయనకు సంబంధించిన ఓ వీడియో తెగ వైరల్ అవుతుంది. అందులో తాను ఇన్నేళ్ల తర్వాత ఏదో వైరాగ్యం తెచ్చుకున్నట్లు అనిపిస్తున్నారు. నా తలరాత నేను ఏం మాట్లాడినా అలా జరుగుతుందంటూ చెప్పుకొచ్చారు. ఇంత వైరాగ్యం ఎందుకొచ్చింది బండ్లన్న అంటూ ఆయన అభిమానులు కామెంట్స్ చేశారు. గబ్బర్ సింగ్ రీ రిలీజ్ హంగామాలో బండ్లన్న మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి ఇంతలోనే ఇలా వైరాగ్యంలో మాట్లాడడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

jayabheridaily.com



## ఎస్ఆర్ క్లాత్ స్టోర్ ప్రారంభిన మైనంపల్లి హనుమంతరావు

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 10 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ క్లాత్ స్టోర్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, కార్యదర్శి నాయిని యాదగిరి చేతుల మీదుగా నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ క్లాస్ స్టోర్ యజమాని ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇక్బాల్, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోనగారి రాజు, రాజశేఖర్ రెడ్డి, బంగారు రెడ్డి, అనిల్ రెడ్డి, ఉప్పల ప్రవీణ్, బాబా, కప్ప భాస్కర్, రవి గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సేవల్లో వైశ్యులు ముందుంటారు

- ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందజేత



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 10 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దావఖాన వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గోలి వెంకటేశం, కీర్తిశేషులు తోట భూమలింగం, కీర్తిశేషులు ఆదిమూలం రాములు జ్ఞాపకార్థం, ఫ్రీజర్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అని వైశ్యులు వ్యాపార రంగంతో పాటు సేవారంగంలో ముందు ఉంటారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ వైశ్య నాయకులు తోట బిక్షపతి, గోలి సంతోష్, ఆదిమూలం నారాయణ సౌజన్యంతో ఫ్రీజర్ అందజేయడం జరిగిందని, అన్నారు, ప్రతి ఒక్కరు సేవ నిరత కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, కొడిప్యాక నారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, కైలాస ప్రభాకర్, అత్తెల్లి కిషన్, ఉత్తనూరి సంపత్, దొంతుల సత్యనారాయణ, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి



**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 10 :**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం సింగాయపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి పెదనాన్న గత 4 రోజుల క్రితం మరణించడంతో సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి హన్మంతరావు మనోధైర్యాన్ని ఇచ్చారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత రావు, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, చిటుకుల మహిపాల్ రెడ్డి, నాయిని యాదగిరి, మల్లారెడ్డి, బంగారు రెడ్డి, హన్మంత రెడ్డి, రెడ్డమైన లింగం, సట్టాగౌడ్, తూంకుంట విష్ణు రెడ్డి, పిట్ల రాజు, రాజశేఖర్ రెడ్డి, జానీ, ప్రవీణ్, సల్మాన్, విష్ణు, శ్రవణ్, మహబూబ్, వెంకటేష్, ప్రశాంత్, స్వామి తదితరులున్నారు.

## మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి



**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 10 :**

వర్గల్ గ్రామంలో శ్రీశ్రీ భ్రమరాంబిక కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేకమైన పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఆ దేవుని అశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. రాబోవు ఎన్నికలలో బియర్ఎస్ గెలువడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లతారమేష్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు దేవగనిక నాగరాజు, మాజీ జెడ్పిటిసి బాలుయాదవ్, కౌన్సిలర్ మల్లేశం, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చూపాలి

- కార్యకర్తలకు ఎమ్మెల్యే రేవూరి పిలుపు

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 10:**





కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి అని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ రోడ్డులోని ఎస్ ఎస్ గార్డెన్ లో సంగెం గీసుగొండ మండలాలు మరియు 15,16,17 డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..బీసీల దశాబ్దాల పోరాటం బీసీ కులగణన మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగినది అని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది అని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది అని, తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే' పేరుతో కుల గణన కార్యక్రమం పగడ్బందీగ నిర్వహించింది అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని, దామాషా ప్రకారం సమ న్యాయం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందే విధంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. పార్టీలో 10 సంవత్సరాలు కష్టపడిన వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలుకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న వడ్లకు 500 రూ బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 55 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చామని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే. కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు, వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ..కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయటం కాంగ్రేస్ పార్టీ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సహసోపేతమైనది అని ఈ సందర్భంగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల గణన పై సర్వే చేసి పూర్తి చేశామని ఈ సందర్భంగా తెలిపారు.

కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచే సినా మొక్కవోని ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కష్టపడే కార్యకర్తలకు తప్పకుండా ఎన్నికల్లో ప్రాధాన్యత ఉంటుందని, ప్రజామోదం ఉన్న నేతలనే ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు అందరూ క్రమశిక్షణ పాటించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలని, గెలుపు కోసం సమిష్టి కృషి చేయాలని, కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటామని, ప్రతి ఒక్కరికీ పార్టీ సమయాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. అలాగే బిఅర్ఎస్ పార్టీ చేసే అబద్దపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.


## ప్రభుత్వ పెన్షనర్స్ పుట్టినరోజు వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంగం లో ఈ కార్యవర్గం సమావేశం తాడిశెట్టి నరసింహ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రధాన మంత్రి నాయకత్వంలో నిర్మలాసీతారం ఆర్థిక మంతి మధ్యతరగతి ప్రజలకు, వేతన జీవులకు, పెన్షనర్స్ 12,00,000 రూపాయలు సంవత్సర ఆదాయం వరకు ఇన్కమ్ టాక్స్ నుండి మినహాయింపు ఇచ్చి చాలా మేలుచేసినారు అన్నారు. ఈ సందర్భంగా హాజరైన పెన్షనర్స్ అందరు కేంద్ర ప్రభుత్వంనకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

పెన్షనర్స్ సంఘం రాష్ట్ర శాఖ మార్చి 2025 మాసం 16,17,18 తేదీలలో రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు కోదాడలో నిర్వహిస్తున్నారు. ఈ ఆటల పోటితో దేవరకొండ యూనిట్ నుండి పాలుగోని రాష్ట్ర స్థాయి బహుమతి పొందాలని జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి కోరినారు. గంగిడి దామోదర్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షులు మాట్లాడుతూ.. నా 70 వ పుట్టినరోజు కార్యక్రమంలో హాజరైన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. వారు హాజరైన వారికి పసందైన భోజనం ఏర్పాటు చేసినారు. అనంతరం కోశాధికారి, జనవరి 2025 మాసం ఆర్థిక నివేదిక సమర్పించిన ఆమోదము పొందినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహాక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, గంధం వసంత, ఆడిటర్స్ వనం బుచ్చయ్య, చెన్నయ్య కార్యవర్గం సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ విద్యాధరి క్షేత్రంలో.. వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 10 :**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, చండీ హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ విద్యాధరి క్షేత్రంతో పాటు శ్రీ శనైశ్చర, శ్రీ లక్ష్మి గణపతి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ శంభు లింగేశ్వర ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ఆలయాలకు పుట్టినిల్లుగా వర్గల్ శంభూగిరి కొండలు విశేష ప్రాచుర్యం పొందినట్లు పేర్కొన్నారు. నిత్యం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుండగా, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరుస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిలో భగవన్నామస్మరణ, ఆధ్యాత్మిక చింతన అలవర్చడం తమ లక్ష్యమని అన్నారు. గత 34 ఏళ్లుగా శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తుల పాలిట కొంగుబంగారంగా, చదువుల తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు విశేష సేవనందిస్తూ తరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పొద్దుటూరి నరసింహారావు, దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, గంగా శ్రీనివాస్ గుప్త, ఇర్రి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్ గుప్త, నూక బిక్షపతి గుప్త, రేణిగుంట శ్రీనివాస్ గుప్త, రంగయ్య గుప్త, దోసపాటి లక్ష్మణరావు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ కు ఘన సన్మానం

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 10 :**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి ఇటీవల తన పదవీకాలం ముగిసిన సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉభయ రాష్ట్రాల అధ్యక్షుడు, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రాజమౌళి గుప్తా సేవలు అభినందనీయమని ఐదు సంవత్సరాలు విజయవంతంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గంతో మమేకమై ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించారని వైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉంటారు అనడానికి రాజమౌళి నిదర్శనం అని, ఇటీవల తన పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజమౌళికి వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, తూప్రాన్ మాజీ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్ సి సంతోష్, తోట బిక్షపతి, అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, అంతునూరు శివకుమార్, ఉత్తనూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, దొంతుల సత్యనారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి యూనివర్సిటీలో భూ సర్వే

**జయభేరి, మేడ్చల్ :**





మైసమ్మగూడ మల్లారెడ్డి యూనివర్సిటీ లో మేడ్చల్ రెవెన్యూ అధికారుల సర్వే నిర్వహించారు. మైసమ్మ గూడా గ్రామ పరిదిలోని సర్వే నంబర్ 641, 642, 643, 644, 641/AA లో మొత్తంగా 8 ఎకరాల భూమిని కబ్జా చేసి మల్లారెడ్డి యూనివర్సిటీ నిర్మించాడని బహదూర్ పల్లి గ్రామానికి చెందిన పిట్ల యాదగిరి కోర్టుకు వెళ్ళాడు.

తమకు వంశ పారపర్యంగా వస్తున్న భూమిని చామకూర మల్లారెడ్డి, అధికారం అడ్డు పెట్టుకొని కబ్జా చేశాడని, తమకు న్యాయం కావాలని 2014 నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నామని పిట్ల యాదగిరి ఆరోపించారు. ఫిబ్రవరి 2వ తారీకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం భూమిని సర్వే చేయాలని, మల్లారెడ్డి యూనివర్శిటీలోని భూమి కబ్జాకు గురైందా లేదా అనేది సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోర్టు అదేశించగా కోర్టు ఆదేశాలతో సోమవారం మల్లారెడ్డి యూనివర్సిటీకి చేరుకున్న మేడ్చల్ మండల రెవెన్యూ సిబ్బంది, సర్వే పూర్తి చేసి రిపోర్టును అడ్వకేట్ కమిషనర్ అందజేస్తామని తెలిపారు. అయితే మొదట సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను మొదట కళాశాల లోనికి అనుమతించకుండా కళాశాల సిబ్బంది ఇబ్బందులకు గురి చేశారు.

తర్వాత పోలీసుల జోక్యంతో మల్లారెడ్డి యూనివర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి రెవెన్యూ అధికారుల తో కలిసి వెళ్ళి సర్వే పూర్తి చేశారు.

**మల్లారెడ్డి మా భూమి కబ్జా చేశాడు :**
**- పిట్ల యాదగిరి**

తమకు వారసత్వంగా ఉన్న భూమిని చమకూర మల్లారెడ్డి కబ్జా చేశాడని పిట్ల యాదగిరి ఆరోపించాడు. తన తండ్రి పిట్ల వీరయ్యకు ఇద్దరు భార్యలు పిట్ల లక్ష్మి, పిట్ల సత్తమ్మ కాగా వీరయ్యకు చెందిన 14 ఎకరాల భూమిని రెండు భాగాలుగా చేయగా మొదటి భార్య కుమారులు పిట్ల చంద్రయ్య, పిట్ల నర్సింహా లు 2 ఎకరాల భూమిని చమకూర మల్లారెడ్డికి అమ్మడం జరిగిందని కానీ మల్లారెడ్డి మిగతా 12 ఎకరాలను కూడా కబ్జా చేసి కళాశాలలు నిర్మించడాని పిట్ల యాదగిరి ఆరోపించారు. తమకు చెందిన భూమి విషయంలో 2013 నుండి న్యాయ పరంగా కొట్లాడుతున్నానని యాదగిరి తెలిపారు. దీనిపై కోర్టు ఆదేశాలతో రెవెన్యూ సర్వేయర్ తో కలిసి న్యాయవాదులు, పోలీసుల సమక్షంలో సర్వే చేయడంతో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**సర్వేలో 10 ఎకరాలు ఉంది:**
**- రెవెన్యూ అధికారులు**

అడ్వొకేట్ జనరల్ ఆదేశాల మేరకు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడా లోని సర్వే నెంబర్ 641, 642, 643 లలో భూ సర్వే చేపట్టడం జరిగింది. నాలుగు సర్వే నెంబర్ లలో మొత్తం కలిపి 10 ఎకరాల భూమి మాత్రమే ఉంది. సర్వే వివరాలను కోర్టుకు సమర్పిస్తాం.

## మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ ను అరెస్టు చేసిన అనంత పోలీసులు

**జయభేరి, అనంతపురం:**

దేశంలో మోస్ట్ వాంటెండ్ గా ఉన్న మధ్యప్రదేశ్ కు చెందన ధార్ గ్యాంగ్ ను అనంతపురం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల అనంతపురంలో భారీ చోరీ చేసిన కేసులో ఈ గ్యాంగ్ కు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. 18 రోజుల కిందట నగరంలోని శ్రీనగర్ కాలనీలోని రాజహంస విల్లాస్ లో భారీ చోరీ జరిగింది. నిందితులు మధ్యప్రదేశ్ కు చెందిన ధార్ గ్యాంగ్ గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్ కు వెళ్లి ముగ్గురిని అరెస్ట్ చేశారు. 90 లక్షల రూపాయల విలువైన బంగారు, వజ్రాల ఆభరణాలతో పాటు... 19 లక్షల 35 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# నామినేషన్ కు పోతు కెసిఆర్ ను నిద్ర లేపుదామని గజ్వేల్ లో ప్రెస్ మీట్ పెట్టినా..!

- అసెంబ్లీ రాని కెసిఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకు..?
- టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బిఆరెస్ దోస్తీ

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 10 :**



ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు అని గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ 4 వద్ద టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్ లో సేద తీరుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కేసీఆర్ గజ్వేల్ లో ఒక్కసారైనా సమస్యలను పట్టించుకునే పాపాన పోలేదన్నారు.
రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బీజేపీ దోస్తీ చేస్తుంది కాబట్టే అభ్యర్థిని ప్రకటించలేదన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని బిఆర్ఎస్ నాయకుల్లో భయం పుట్టుకుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గా నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్ బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బిఆర్ఎస్ మద్దతిస్తుందని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువురాని ఎద్దేవ చేశారు. బీజేపీ లో 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అన్నారు.ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీ అని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహించడం జరిగింది. కుల గణన సర్వే తో దేశానికి ఆదర్శంగా నిలిచాం అని తెలిపారు.పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించాం అన్నారు.కేటీఆర్ మేకపోతు గాంభీర్యంని ప్రదర్శిస్తున్నాడని తెలిపారు.
బిఆర్ఎస్ లో కేటీఆర్ కవిత హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోంది చెప్పారు.బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చినా ఘనత రేవంత్ రెడ్డి కి దక్కిందన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది చెప్పారు.మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చాం అన్నారు.సీఎం రేవంత్, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కానపురం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**జయభేరి, సిద్దిపేట:**

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a) నుండి (f) మరియు 22 (2) (a) & (b), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం. 12.02.2025 ఉదయం 6:00 నుండి 27.02.2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తా రోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.
సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు 12.02.2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 27.02.2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి.ఎన్.ఎస్, సెక్షన్ 70(A), 70(B) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం

- రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ,మాజీ ఎఫ్డీసీ చైర్మన్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 10 :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, సోమవారం అభిషేకం, హోమం కుంకుమార్చనలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో మహిళలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ సంఘం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఈ సందర్భంగా గుర్తు చేశారు.
గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు లింగంగారి రాజా గౌడ్. రాజశేఖర్ శర్మ పంతులు మాట్లాడుతూ.. గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి ఏటా జాతర మహోత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.
ఈ కార్యక్రమాల్లో గౌడ సంఘం కమిటీ సభ్యులు పంజాల గణేష్ గౌడ్, సింగీతం అశోక్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, జంగం బలరాం గౌడ్, తాళ్ల నాగరాజుగౌడ్, పంజాల రాజ మల్లయ్య గౌడ్, అప్కరి సుధాకర్ గౌడ్, జంగం వెంకట్ గౌడ్, పంజల రాజు గౌడ్, బాలయ్య గారీ స్వామి గౌడ్, అంకుర్ గారి భూమా గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, బబ్బురి స్వామి గౌడ్, సంగుపల్లి నరసింహులు గౌడ్, నక్క రేగొండ గౌడ్, మురళి గౌడ్,పంజాల శంకర్ గౌడ్, రాయపోల్ దుర్గాప్రసాద్ గౌడ్, సంగుపల్లి తిరుపతి గౌడ్, బొర్జ నర్సాగౌడ్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**జయభేరి, గజ్వేల్ ఫిబ్రవరి 10 :**




సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నంగునూరి సత్యనారాయణ మనుమరాలు సిద్ది వర్ష జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య శేఖర్ మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సిద్దిపేటకు చెందిన సిద్ది వర్ష పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.
అలాగే సిద్ది వర్ష ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ రాయల్ పై పోలీసులకు పిర్యాదు

- లక్ష్మి, కిరణ్ రాయల్ బాధితురాలు

**జయభేరి, తిరుపతి:**

కిరణ్ రాయల్ వ్యవహారం పై బాధితురాలు లక్ష్మి సోమవారం నాడు ఎస్పీ ను కలిసి గ్రీవెన్స్ లో పిర్యాదు చేసారు. న్యాయం చేయాలని, కిరణ్ రాయల్ చేసిన అన్యాయం మొత్తం ఆధారాలు తో సహా అందజేసారు. డబ్బులు ఉన్నంత వరకు కిరణ్ రాయల్ నన్ను వాడుకున్నాడు. నా పిల్లలు భవిష్యత్ కోసం పోరాటం చేస్తున్నా. కిలాడి లేడీ అంటూ నాపై అసత్య ప్రచారం చేస్తున్నాడు కిరణ్ రాయల్ అని అన్నారు. అతని మాయ మాటలకు మోసపోయాను,నా పై లక్ష రూపాయలకు చెక్ బౌన్స్ కేసు ఉంది. అతనికి, నాకు కేసులు ఉన్నాయి. నిజం ఎప్పటికైన బయట పడుతుంది.
నా కుటుంబ సభ్యులు నన్ను దూరం పెట్టారు, నా బిడ్డకు సర్జరీ కు డబ్బులు అడిగితే , నాదగ్గర నుంచి ఖాళీ చెక్ తీసుకున్నాడు. నాపై నిందలు వేస్తున్నారు..నన్ను ఎంతో అవమానించాడు. నా వెనక పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఉన్నారు అంటూ భయపెట్టాడు. ఎన్నికలు అయిపోగానే మొత్తం నగదు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాడు, నేను నమ్మాను,మోస పోయాను. కిరణ్ రాయల్ కు అమ్మాయిలను మోసం చేయమని పవన్ కల్యాణ్ చెప్పారా. పార్టీకి దూరంగా ఉండాలి అని జనసేన ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. 2013 నుంచి కిరణ్ రాయల్ తో సంబంధాలు ఉన్నాయి 2015 తో ముగిశాయి అంటూ అసత్య ప్రచారం చేశాడు. మానస అనే అమ్మాయిని మోసం చేశాడు, అమ్మాయి జీవితం నాశనం చేశాడు. ఆ తర్వాత నేను వచ్చాను..నేను కాక వేరొక అమ్మాయి తో చనువుగా ఉన్నాడు, కిరణ్ రాయల్ మోసగాడు అని చెప్పాను. ఆ అమ్మాయి జీవితం ఇబ్బంది పెట్టవద్దు అనుకుని ఇన్నాళ్లు బయట పెట్టలేదు. నాకు ఏపార్టీ మద్దతు లేదు, నాకు న్యాయం చేయాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కు కోరుతున్నాను. ఈలాంటి నీచుడ్ని వదిలి పెట్టొద్దు, ఎంత మంది జీవితాలు నాశనం చేస్తాడో అని భయంగా ఉంది. నాకు డబ్బులు ఇస్తే లక్ష్మి ను వదులు కుంటాను, అని వేరొక మహిళతో చెప్పాడు.
మహిళ నాతో మాట్లాడిన ఆడియో విడుదల చేసింది లక్ష్మి . వాళ్లింట్లోనే ఆ అమ్మాయిని కొట్టాడు కిరణ్ రాయల్ . ఇవన్నీ సాక్ష్యాలు చూసిన తర్వాత కొంత మంది సపోర్ట్ చేస్తున్నారు అంటే అర్థం కావడం లేదు. ఇలాంటి వాళ్ళు ఎంతో మంది ఉన్నారు, అతని అవసరం తీరిపోతే వదిలిపోతాడు. అతని అన్ని ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. నాకు ఇవ్వాల్సిన కోటి 20 లక్షలు రూపాయలు ఇప్పించండి. అతని సన్నిహితులు , కిరణ్ రాయల్ కాణిపాకం కు వచ్చి ప్రమాణం చేస్తాడా.. నేను ఇప్పుడే వదులు కుంటా నని అన్నారు. ఇన్నాళ్లు నన్ను చంపుతాను అంటే భయపడ్డాను, అందుకే మీడియా ముందుకు వచ్చాను. నా అత్త నుంచి వచ్చిన ఆస్తులు అమ్మి నగదు కిరణ్ ను నమ్మి ఇచ్చాను, మోస పోయాను. నా బాస్ వస్తున్నాడు డబ్బులు కావాలి అంటూ నా దగ్గర తీసుకున్నాడు. 25 సవర్ల బంగారం నా దగ్గర తీసుకున్నాడు, నాకు ఇచ్చింది 5 లక్షలు మాత్రమే ఇచ్చాడు.
గత పదేళ్లుగా అతను వాడే సెల్ ఫోన్ లు , అన్ని నేనే కొనిచ్చాను, అతను అనుభవిస్తున్న ప్రతి పైసా నాదే. నాకు అప్పులు ఇచ్చిన వాళ్ళు ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయి, అందుకే ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నా. జనసేన పార్టీ నాయకులు తో నాకు ఫోన్ చేయించి బెదిరిస్తున్నాడు . మోస పోయింది నేను, మోసం చేసింది కిరణ్.
జనసేన పార్టీ నుంచి వీర మహిళలు ఓట్ ఫర్ కిరణ్ అంటూ ప్రచారం చేయడం బాధాకరం. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలి అంటూ పార్టీ ప్రకటన విడుదల చేసింది. నా దగ్గర ఉన్న ఆధారాలు విడుదల చేస్తే, పవన్ కళ్యాణ్ ఇప్పటికీ ఇప్పుడే సస్పెండ్ చేస్తారు. దయచేసి ఒక ఒంటరి మహిళకు న్యాయం చేయండి, వాస్తవాలు గ్రహించండని అన్నారు.



## మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జయభేరి, దేవరకొండ :**

సోషల్ మీడియా లో కొందరు ఆకతాయిలు మాత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఈద్గా మరియు మక్కా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అడిషనల్ సుపర్డెంట్ ఆఫ్ పోలీస్ దేవరకొండ ను కలిసి ఫిర్యాదు చేశారు.. ఈ మేరకు కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ లు మాట్లాడుతూ కొందరు కావాలని మత పరమైన వ్యాఖ్యలు చేసి సమాజంలో దురుద్దేశాలు సృష్టించేందుకు.. సోషల్ మీడియా వేదిక గా మత పరమైన వైరుధ్యాలను రెచ్చగొట్టి లబ్దిపొందలని చూస్తున్నారని. అలాంటి వారిని ఉపేక్షించకూడదని పేర్కొన్నారు.. శాంతిని నెలకొల్పి అందరూ కలిసి ఉండాలనేదే తమకు ఇస్లాం నేర్పిందన్నారు. ఇకపై ముస్లిం మైనారిటీలను కించపరిచే విధంగా ఎవరు మాట్లాడిన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ మునీర్, మహ్మద్ ఖాజా మైనోద్దీన్, మహ్మద్ జాఫర్ ఖాన్, మహ్మద్ ఫయాజ్, మహ్మద్ సులేమాన్, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ ఆరిఫ్ లతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు ప్రచార్ సమితి జిల్లా కమిటీ సమావేశం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో IB లో సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ జిల్లా కమిటీ సమావేశం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం2005 పారదర్శకత జవాబుదారితనం ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందని ప్రజాస్వామ్య పాలన భలోపెతనం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టం సమాచార హక్కు చట్టం 2005 అని రాష్ట్ర అధ్యక్షులు కాట్రాత్ రాజు నాయక్ మాట్లాడారు. ఈ సమావేశంలో సమాచార హక్కు ప్రచార్ సమితి ఐడి కార్డ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సలహాదారులు ఉప్పల ఓంకారం, నల్గొండ జిల్లా కార్యదర్శి ఏనుగుల వెంకటేశ్వర్లు, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు రమేష్ నాయక్, చింతపల్లి మండల అధ్యక్షులు సురేష్, నేరేడు గొమ్ము మండల అధ్యక్షులు హరీష్, మండల కార్యదర్శి ఆంజనేయులు, శివ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ తెలంగాణ గాయకుడు వెంకట్ రెడ్డితో ముఖాముఖి



**దేవరకొండ :**

స్థానిక మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ తెలంగాణ గాయకుడు వెంకట్ రెడ్డితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వెంకట్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ అనేక విషయాల మీద పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. రమావత్ రవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సామాజిక అంశాల పైన అవగాహన ఏర్పడుతుంది అలాగే సంస్కృతిక అంశాలపై కూడా అభిరుచి ఏర్పడుతుందనీ కావున ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్ రెడ్డి కి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.రమావత్ రవి తెలుగు శాఖ అధ్యక్షులు జి. కోటయ్య, పరీక్షల విభాగాధిపతి సిహెచ్ లింగమయ్య ఆంగ్ల విభాగాధిపతి డా. ఎం ప్రభాకర్, జి. లింగారెడ్డి ,తెలుగు అధ్యాపకులు ఏ.శ్రీను తదితర అధ్యాపక అధ్యాపకేతర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఒద్దు అని అరవరోజు నిరసన



**జయభేరి, సంగారెడ్డి:**

ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అత్యధిక సంఖ్యలో మహిళలు, గ్రామ యువకులు రైతులు పాల్గోన్నారు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ జరిగింది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేసారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్, డంపింగ్ యార్డ్ నుండి మా ప్రాంత ప్రజలను కాపాడండి. భవిష్యత్తు తరాలను కాపాడండి, డంపింగ్ యార్డ్ వల్ల మా పిల్లలా భవిష్యత్తును కోల్పోతాం. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మూలించే వరకు ఉద్యమం ఆపమని తేల్చి చెప్పారు.



# తింటూనే సులువుగా బరువు తగ్గండి

■ వర్కవుట్స్, డైటింగ్ లేకుండా బరువు తగ్గే చిట్కాలు ఉన్నాయి. దానికి మీరు చేయాల్సిందల్లా ఆరోగ్యంగా తినడమే. తింటూ బరువు ఎలా తగ్గొచ్చో డైటీషియన్లు వివరిస్తున్నారు. ఈ వెయిట్ లాస్ టిప్స్ అందరికీ ఉపయోగపడతాయి.

ఈ రోజుల్లో చాలా మందికి బరువు పెరగడం పెద్ద సమస్యగా మారింది. బరువు తగ్గడానికి అనేక రకాల వ్యాయామాలు, డైటింగ్ వంటివి చేస్తూ ఉంటారు. కానీ అవేవీ బరువును సులువుగా తగ్గించలేకపోతున్నాయి. అయితే జీవనశైలిలో చిన్న మార్పులు చేసుకోవడం ద్వార బరువును సులువుగా తగ్గించుకోవచ్చు. గురుగ్రావ్ కు చెందిన డైటీషియన్ డాక్టర్ అన్షుల్ సింగ్ బరువు తగ్గడానికి కొన్ని సులభమైన చిట్కాలను చెబుతున్నారు. దీని ప్రకారం తీవ్రమైన వ్యాయామాలు, డైటింగ్ లేకుండా కూడా బరువు తగ్గవచ్చు.

**జీవనశైలి మార్పులు**

బరువు తగ్గడానికి కొన్ని జీవనశైలిలో మార్పులు చేయడం ఒక ముఖ్యమైన దశ. ఈ చిన్న మార్పులు బరువు నియంత్రణలో చాలా సహాయపడతాయి. ప్రతి రోజూ నిద్రా వేళలు మారడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది, ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో, రాత్రిపూట 78 గంటల నిద్ర తీసుకోవడం బరువు నియంత్రణకు సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడం వల్ల బరువు తగ్గవచ్చు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి ఒత్తిడిని తగ్గించుకోవడానికి కీలకం.

**తగినంత నీరు త్రాగాలి**

తగినంత నీరు త్రాగటం కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నీరు లేక పోవడం జీవక్రియపై దుష్ప్రభావాన్ని చూపుతుంది, ఇది బరువును పెంచేస్తుంది. నీరు మీరు ఎంతగా తాగితే అంత ఆరోగ్యం. డైటింగ్ మాత్రమే కాదు, ఆహారపు అలవాట్లలో కొన్ని సాధారణ మార్పులు చేయడం కూడా బరువు నియంత్రణకు సహాయపడుతుంది. ఆహారంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోండి. వీటిలో ఉండే ఫైబర్, విటమిన్లు వంటివి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

**తృణధాన్యాల వినియోగం**

తృణధాన్యాల వినియోగం కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. చక్కెర, కొవ్వు ఉన్న పదార్థాలను తినడం మానేస్తే బరువు సులువుగా తగ్గుతారు. చక్కెర, కొవ్వు ఉన్న ఆహారాలలో కేలరీలు అధికంగా ఉంటాయి, ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది.

**మెట్లు ఎక్కడం**

నడక బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నడక శరీరంలోని క్యాలరీలను కరిగించి బరువును నియంత్రిస్తుంది. మెట్లు ఎక్కడం కూడా ఎంతో ఆరోగ్యకర మైన పద్ధతి. సాధ్యమైనంత వరకు ఎలివేటర్లకు బదులుగా మెట్లను ఉపయోగించండి. ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

**యోగా**

యోగా, ధ్యానం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు బరువు నియంత్రణకు సహాయపడతాయి. వీటిని ప్రతిరోజూ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

ఆహారాన్ని తగ్గించుకోవడం ద్వారా కూడా బరువును తగ్గొచ్చు. మనదేశంలో మూడు పూటలా భోజనం చేస్తారు. దాన్ని రెండు పూటలకు తగ్గించండి. ఒక పూట తేలికపాటి పండ్లతో సరిపెట్టుకోండి. ఇది కూడా బరువు త్వరగా తగ్గేందుకు సహకరిస్తుంది.

(గమనిక: హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ కోసం ఇక్కడ అందిస్తున్నాం. ఇది కేవలం సమాచారం మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి సందేహాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించండి.)





# రోహిత్ శతకం.. మళ్లీ విఫలమైన కోహ్లి

■ 'రో' దంచేశాడు.. మరి 'కో' సంగతేంటీ? రోహిత్ సెన్సేషనల్ సెంచరీ.. కోహ్లి ఫామ్ పై ప్రశ్నలు

■ టీమ్ఇండియాకు మెయిన్ పిల్లర్స్ రోహిత్, కోహ్లి. వీళ్లలో రోహిత్ ఇంగ్లండ్ పై రెండో వన్డేతో ఫామ్ లోకి వచ్చాడు. మరి కోహ్లి సంగతేంటీ? విరాట్ వైఫల్యంపై ఆందోళన కొనసాగుతోంది. రోకో రాణిస్తేనే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ గెలుపు ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి.

**రోకో రాణిస్తేనే..**

ప్రస్తుత భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి రెండు మెయిన్ పిల్లర్స్. వీళ్లను అభిమానులు ముద్దుగా 'రోకో' అని పిలుచుకుంటారు. ఈ టాప్ ప్లేయర్లు ఇద్దరు రాణిస్తే టీమ్ఇండియాకు అసలు తిరుగే ఉండదు. గతంలో చాలా మ్యాచ్ ల్లో రోకో బ్యాటింగ్ లో అదరగొట్టి జట్టను గెలిపించారు. ఫిబ్రవరి 19న ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభమవుతున్న నేపథ్యంలో వీళ్లిద్దరూ ఫామ్ అందుకోవడం కీలకం.

**రోహిత్ శర్మ సెంచరీ..**

ఎన్నో నెలలుగా ఫామ్ కోల్పోయి తంటాలు పడుతూ విమర్శల పాలవుతున్న రోహిత్ శర్మ.. మొత్తానికి సెంచరీతో ఫామ్ లోకి వచ్చిన విషయం తెలుసు కదా. ఇంగ్లండ్ తో జరిగిన రెండో వన్డేలో 90 బంతుల్లోనే 119 రన్స్ చేశాడు. వన్డేల్లో అతనికిది 32వ సెంచరీ కావడం విశేషం. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్ ఫామ్ లోకి రావడం అభిమానులను ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ లో ఓపెనర్ గా అత్యధిక పరుగులు చేసిన ఇండియన్ బ్యాటర్లలో రోహిత్ రెండో స్థానానికి ఎగబాకాడు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్ ను వెనక్కి నెట్టాడు.

**కోహ్లి కూడా అందుకుంటే..**

రోహిత్ సెంచరీతో సత్తాచాటడంతో ఇప్పుడు అందరి ఫోకస్ కేవలం కోహ్లీపైనే ఉంది. ఈ సీనియర్ బ్యాటర్ కూడా రోహిత్ లా ఫామ్ లోకి రావాలని అందరూ ఆశిస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు చివరగా భారత్.. ఇంగ్లండ్ తో మూడో వన్డే ఆడుతుంది. ఈ మ్యాచ్ లో కోహ్లి తిరిగి పరుగుల బాట పడితే భారత జట్టుకు ఇక ఎలాంటి సమస్య ఉండదు.

**అప్పుడే చివరి సెంచరీ..**

కోహ్లి వన్డేల్లో చివరగా 2023 నవంబర్ 15న వాంఖడేలో న్యూజిలాండ్ పై సెంచరీ చేశాడు. ఆ తర్వాత ఆసీస్ పై హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అనంతరం ఆడిన నాలుగు వన్డేల్లో కలిపి 63 పరుగులే చేశాడు. ఇంగ్లండ్ తో తొలి వన్డేకు మోకాలి వాపుతో దూరమైన కోహ్లి.. రెండో వన్డేలో 5 పరుగులకే ఔటయ్యాడు. బుధవారం (ఫిబ్రవరి 12) ఇంగ్లండ్ తో జరిగే మూడో వన్డేలో కోహ్లి రాణించాలని టీమ్, ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. రోహిత్ శర్మ వన్డేల్లో సుమారు 16 నెలల తర్వాత సెంచరీ చేయడంతో అతనిపై ఇప్పుడు అన్నివైపుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ అయితే రోహిత్ ను ఆకాశానికెత్తాడు. విమర్శకుల నోళ్లు మూయాల్సింది ఇలాగే అని బిగ్ బీ అనడం విశేషం. తన బ్లాగ్ లో టీమిండియా కెప్టెన్ గురించి ఎంతో విలువైన మాటలు రాశాడు.

**రోహిత్ సరిగ్గా అలాగే నోళ్లు మూయించాడు: అమితాబ్**

తనను విమర్శిస్తున్నవారికి ఎప్పుడైనా అంచనాలకు మించి రాణించి సమాధానం చెప్పాలని, రోహిత్ అదే చేశాడని అమితాబ్ బచ్చన్ అభిప్రాయపడ్డాడు. "మనం నిల్చొన్న కాళ్లు.. అవి తిరిగే నేల.. అందుకోసం తిరిగిన దూరం.. చివరికి వాటికి కావాల్సిన మసాజ్ చేస్తే.. ఇన్నేళ్లూ ఏం మిస్సమయ్యామో మనకు తెలుస్తుంది. ప్రధాన ఈవెంట్లో కాస్త తగ్గినా.. క్రికెట్ లో మాత్రం బ్రిట్స్ కు సాహసోపేతమైన దెబ్బ కొట్టాడు. అత్యద్భుతం. అంచనాలను మించి రాణించడమే విమర్శకుల నోళ్లు మూయించడానికి ఉన్న ఏకైక మార్గం. రోహిత్ అదే చేశాడు" అని బిగ్ బీ అన్నాడు. ఇదే బ్లాగ్ లో మనిషి మెదడుకు ఉన్న సామర్థ్యం గురించి కూడా అమితాబ్ కవితాత్మకంగా వర్ణించాడు.



# రిలేషన్ బ్రేకప్ కాకుండా ఉండాలంటే..

■ గొడవ జరిగిన తర్వాత ఈ పనులు చేయకుండా ఉండేందుకు ప్రయత్నించండి!

■ రిలేషన్ షిప్‌లో మనస్పర్ధలు కామన్, భార్యాభర్తల్లో గొడవలూ సాధారణం. కానీ, అవి కాసేపటి వరకే ఉండాలి. వెంటనే సర్దుకుపోయే బంధాలే కదా కలకాలం నిలిచేది. మరి అలా నిలబెట్టుకోవడానికి మీరేం చేయాలి. ఏం చేయకూడదో తెలుసుకుందామా..?

ప్రేమికులైనా, భార్యాభర్తలైనా, జీవితాంతం కలిసి ఉండాలనుకుంటే, కొన్ని రకాల బిహేవియర్లను కంట్రోల్ చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది మీ రిలేషన్‌ను నిలబెట్టడమే కాదు, బలంగానూ, సంతృప్తికరంగానూ ఉంచుతుంది. ప్రతి రిలేషన్‌లో కచ్చితంగా ఉండే ప్రేమ, నమ్మకం అనేవి గొడవ జరిగిన తర్వాత మళ్లీ మిమ్మల్ని కలిపేవి అవే. కానీ, ఆ ఆవేశంలో కొన్ని పనులు చేస్తే మాత్రం జీవితాంతం రిగ్రెట్ ఫీలవుతారని నిపుణులు చెబుతున్నారు. ఆ సలహాలేంటో తెలుసుకుందామా..

**గొడవ సమసిపోక ముందు నిద్రపోకండి**

మీరు గొడవ సమయంలో మీ మీద నియంత్రణ కోల్పోయి, అవమానకరమైన మాటలు అంటుంటారు. అయితే వాటి గురించి పరస్పరం చర్చించుకుంటేనే ఆవేశం తగ్గుతుంది. అలా కాకుండా మీరొక్కరే రియలైజ్ అయి నిద్రపోకండి. ఇద్దరూ గొడవను మరిచిపోయి నిద్రించడం అనేది ఉత్తమ మార్గం. ఇలా జరగడం వల్ల మీ సంబంధాన్ని శాశ్వతంగా దెబ్బతీసే పరిణామాలు రాకుండా ఉంటాయి. అలాగే, మీరు తప్పు చేశారని భావించి, తర్వాత క్షమించమని అడగవలసిన అవసరం తగ్గుతుంది.

**బంధువుల మాటలు గొడవలో ప్రస్తావించకండి**

మీ భాగస్వామితో ఏదైనా గొడవలు జరుగుతుంటే, కాస్త స్పృహలో ఉండి మాట్లాడండి. మీకు అనిపించిన, కనిపించిన విషయాలను మాత్రమే చర్చించండి. అలా కాకుండా మీ సోదరుడు/సోదరి, స్నేహితుడు, తల్లిదండ్రులు ఎవరి నుంచైనా విన్న మాటలను గొడవ సమయంలో అస్సలు చెప్పకండి. అలా చేయడం వల్ల, మీ భాగస్వామికి మీ బంధువుల పట్ల గౌరవం తగ్గుతుంది. ఎందుకంటే, కొద్ది సమయం తర్వాత మీరు మీ భాగస్వామితో రాజీ పడిపోతారు కానీ, బంధువుల గురించి మీరు ప్రస్తావించిన మాటలను ఆమె మనసులో నుంచి తొలగించలేరు.

**లోపాలను అంగీకరించడం చాలా ముఖ్యం**

ఒక్క విషయం గుర్తు పెట్టుకోండి. ఏ మనిషి పర్ఫెక్ట్ కాదనేది మీరు అర్థం చేసుకుంటే బంధాలు బలంగా ఉంటాయి. ఎదుటి మనిషిలో కేవలం లోపాలనే చూస్తూ ఉంటే, వైవాహిక జీవితమైనా, ప్రేమ బంధమైనా ఎక్కువ కాలం నిలవదు. మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవన్ అంటారు. స్వర్గంలో కలిసిన బంధం సంతోషంగా ఉండాలి. కానీ, లోపాలను వెతుక్కుంటూ వాదనలతో కాదు. మీ బంధాన్ని నిలబెట్టుకునేందుకు ఒక్కొక్క ఇటుకను పేర్చుకుని ఒక ప్రేమ మందిరాన్ని నిర్మించుకోవాలి. చిన్న మనస్పర్ధలకే లోపాలను ఎత్తిచూపి బంధాల గోడలను బద్దలు కొట్టకండి. కాబట్టి, మీ భాగస్వామి నుంచి కొన్ని మార్పులు కోరుకుంటే, మీలో కూడా మార్పులు చేసుకోండి. అప్పుడే సంబంధం ఎక్కువ కాలం ఉంటుంది.

**ఏమేం పనులు చేస్తే మంచిది:**

మీరు ఒకరికొకరు అనుభవాలు, భావనలు పంచుకుంటే, ఆ బంధం మరింత బలపడుతుంది. పరస్పర భావాలను అర్థం చేసుకోవడంతో పాటు గౌరవించడం అలవాటు చేసుకోండి. బంధంలో విశ్వాసం చాలా ముఖ్యమైనది. మనసులోని భావాలను సరిగ్గా చెప్పడం, మౌనంగా ఉండకపోవడమే మంచిది. ఒకరికొకరు సమయం కేటాయించడం, వాళ్ళ అవసరాలు, అభిరుచులను గమనించి వాటిని తీర్చడం ముఖ్యం. ఏవైనా అడ్డంకులు ఎదురైతే, వాటిని రహస్యంగా లేదా పనికిరానివిగా పరిగణించకుండా, ఇద్దరూ కలిసి మాట్లాడి పరిష్కరించుకోండి. ఒకరి భావాలను గౌరవించి, సహనం చూపించి వ్యవహరించండి. వ్యక్తిగత స్థాయిలో అభిరుచులు, కొత్త పనులు చేయడం గురించి ఎప్పటికప్పుడు పునరాలోచించడం ముఖ్యం.

జయభేరి సినిమా
11-02-2025
మంగళవారం
jayabheridaily.com



# ప్రేమికుల రోజున థియేటర్లో సినిమా సందడి..

ప్రేమికుల రోజున రొమాంటిక్ సినిమాలు విడుదల చేయడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈసారి సీన్ రివర్స్ అయింది. ఫిబ్రవరి 14న ఐదు సినిమాలు రానుండగా అందులో రెండు మాత్రమే రొమాంటిక్ మూవీస్. మిగిలినవి 3 డిఫరెంట్ జానర్. మరి ఈ వాలంటైన్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం రండి..
విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన చిత్రం 'లైలా'. ఆకాంక్ష శర్మ ఇందులో హీరోయిన్. ఈ సినిమా కోసం తొలిసారి లేడీ గెటప్ విశ్వక్. ఈ మూవీ ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో బ్రహ్మానందం ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాతమనవళ్లుగా నటించిన సినిమా 'బ్రహ్మ ఆనందం'. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలోకి రానుంది. విక్కీ కౌశల్, రష్మిక ప్రధాన పాత్రల్లో ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన పీరియాడిక్ డ్రామా చిత్రం 'ఛావా'. లక్ష్మణ్ ఉటేకర్ రూపొందించిన ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా కెరీర్ స్టార్టింగ్‌లో నటించిన చిత్రం 'కృష్ణ అండ్ హిజ్ లీలా'. రవికాంత్ పేరేపు దర్శత్వంలో రానా దగ్గుబాటి సమర్పణలో సురేశ్ ప్రొడక్షన్స్‌లో రూపొందింది. శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలినీ కథానాయికలుగా నటించిన విభిన్న ప్రేమకథా చిత్రంగా 2020లో కరోనా లాక్ డౌన్ సమయంలో ఓటీటీలో విడుదలై యువతను మెప్పించింది. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజును పురస్కరించుకొని 'ఇట్స్ కాంప్లికేటెడ్' పేరుతో ఈ చిత్రన్నీ థియేటర్లలో విడుదల చేయనున్నారు మేకర్స్. 'రణం'తో సత్తా చాటిన అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'తల'. అయన తనయుడు రాగిన్ రాజ్‌ను హీరోగా పరిచయం చేస్తున్న ఈ మూవీలో అంకిత నస్కర్, ఎస్తేర్, అవినాష్, సత్యం రాజేశ్, అజయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 14న విడుదల ప్రేక్షకులను అలరించనుంది.

# చిరు మామూలోడు కాదు..



ఓ పద్ధతి.. ఓ ప్లానింగ్.. ఓ విజన్ అంటూ ముందుకెళ్తున్నారు చిరంజీవి. ఈయన ప్లానింగ్ చూస్తుంటే కుర్ర హీరోలకు కూడా కుళ్లు వచ్చేస్తుందేమో..? కాస్త గ్యాప్ తీసుకుంటున్నట్లు కనిపిస్తున్నారు కానీ ఆ తర్వాత గ్యాప్ లేకుండా కుమ్మేయాలని మాస్టర్ ప్లాన్ వేస్తున్నారు మెగాస్టార్. ఏడాదిన్నరలో 3 సినిమాలతో రాబోతున్నారీయన. ఇంతకీ చిరు ఏం చేస్తున్నారు..?
విశ్వంభర షూటింగ్ చివరిదశకు వచ్చేసింది.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు దర్శకుడు వశిష్ట. మరోవైపు విశ్వంభర పూర్తి కాగానే.. రెండు సినిమాలు లైన్‌లో పెట్టారు చిరంజీవి. అనిల్ రావిపూడి రేసులో ముందున్నారు. మే నుంచే ఈ కాంబినేషన్ సెట్స్‌పైకి రానుందని నిర్మాత సాహు గరపాటి క్లారిటీ ఇచ్చారు. సంక్రాంతికి సినిమా రిలీజ్ అంటూ కన్ఫర్మ్ చేసారు. చిరంజీవితో ఎప్పట్నుంచో సినిమా కోసం ప్లాన్ చేస్తున్నారు అనిల్. నిజానికి సంక్రాంతికి వస్తున్నాం కథ ముందుగా చిరుకే చెప్పారు అనిల్. అయితే అది మెటీరియలైజ్ కాలేదు. ఇప్పుడన్నీ కుదిరాయి.. బాస్‌తో పక్కా మాస్ సినిమా చేయబోతున్నారు అనిల్ రావిపూడి. విశ్వంభర విడుదలైన ఆర్నెళ్ళలోపే అనిల్, చిరు సినిమా కూడా రానుంది. అంటే ఫ్యాన్స్‌కు డబుల్ బొనాంజా అన్నమాట. 2025 సెకండాఫ్‌లో విశ్వంభర.. 2026 సంక్రాంతికి అనిల్ సినిమాలతో రానున్నారు చిరంజీవి. ఇక శ్రీకాంత్ ఓదెల సినిమా సైతం వచ్చే ఏడాదే రానుంది. నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్న ఓదెల.. దీని తర్వాత మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నారు. అంటే ఏడాదిన్నర గ్యాప్‌లోనే 3 సినిమాలతో రాబోతున్నారు మెగాస్టార్. పైగా మూడు కుర్ర దర్శకులతోనే..!



# స్పీడ్ పెంచిన కేతిక..


కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ అమ్మడు తన నటనతో ప్రేక్షకులను కవ్వించింది ఈ అమ్మడు. వరుసగా సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. కానీ సోషల్ మీడియాలో ఈ చిన్నది తన అందాలతో కవ్విస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు సంచలన నిర్ణయం తీసుకుంది. స్పెషల్ సాంగ్ కు ఓకే చెప్పింది ఈ చిన్నది. నితిన్ హీరోగా నటిస్తున్న రాబిన్ హుడ్ సినిమాలో ఈ అమ్మడు స్పెషల్ సాంగ్ చేస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కేతిక స్పెషల్ సాంగ్ చేస్తుందని అనౌన్స్ చేశారు. కేతిక పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ తన కొత్త సినిమాను అనౌన్స్ చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న సింగిల్ అనే సినిమాలో కేతిక హీరోయిన్ గా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా టైటిల్ టీజర్ ను విడుదల చేశారు. ఇక ఈ సినిమా కేతికకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.



# అందాలతో గత్తర లేపుతున్న ఆషికా

కర్ణాటకలోని తుమకూరులో పుట్టి పెరిగిన ఈ బ్యూటీ.. బుల్లితెర నుంచి తన కెరీర్ నుంచి ప్రారంభించింది. పలు డ్యాన్స్ షోలలో పాల్గొని.. 2014లో మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచింది. ఈమె అక్క అనూష రంగనాథ్ కూడా కన్నడ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్. 'క్రేజీ బాయ్' అనే మూవీతో కన్నడ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆషికా రంగనాథ్.. 'రాంబో2' మూవీతో తన తొలి హిట్‌ను ఖాతాలో వేసుకుంది. 'మదగజ', 'అవతార పురుష', 'గరుడ' లాంటి చిత్రాలతో అషికా రంగనాథ్ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే పలు స్టార్ హీరోల సినిమాల్లోనూ క్యామియో రోల్స్‌లో అలరించింది ఈ అందాల భామ. మరోవైపు 'పట్టాత్తు ఆర్సన్' అనే మూవీతో తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆషికా.. గత ఏడాది తెలుగు ప్రేక్షకులను 'అమిగోస్' చిత్రంతో పలకరించింది. ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర అనుకున్నంత విజయం సాధించకపోయినా.. అషికా నటనకు మంచి మార్కులే పడ్డాయి.
ఆ తర్వాత 'నా సామి రంగా' చిత్రంలో నాగార్జున సరసన యాక్ట్ చేసి.. పల్లెటూరి అమ్మాయిలా అందరినీ అలరించింది. ఇక ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి మూవీ 'విశ్వంభర'లో నటిస్తోంది. అటు కన్నడం, తమిళ భాషల్లోనూ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది అషికా. ఇక సినిమాలతో పాటు ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామరస్ ఫోటోలు.. షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ వయ్యారి తన ఫోజులతో కవ్విస్తుంది.



# విజయ్ ఫ్యాన్స్‌కు గోల్డెన్ ఆఫర్.. రౌడీ హీరో సినిమాలో నటించే ఛాన్స్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో మరో క్రేజీ మూవీలో నటిస్తున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'రాజా వారు రాణి గారు' సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ చిత్రమిది. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమా రూపొందనుంది.
ఈ రోజు ఈ సినిమా నుంచి ఆడిషన్స్ అనౌన్స్ మెంట్ చేశారు. 2565 ఏళ్ల వయసున్న మేల్, 2560 ఏళ్ల వయసు గల ఫీమేల్ ఆర్టిస్టులు, నటనలో ఆసక్తి గల 514 ఏళ్ల బాయ్స్, 512 ఏళ్ల గర్ల్స్ ఈ ఆడిషన్స్ లో పాల్గొనవచ్చు. కాకినాడ హోటల్ శ్రీవత్సలో ఈ నెల 15, రాజమండ్రి హోటల్ సూర్యలో ఈ నెల 17న, భీమవరం హోటల్ గ్రాండ్ లీల కృష్ణలో ఈ నెల 19న ఈ ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. ఔత్సాహిక నటీనటులకు ఇదొక గొప్ప అవకాశంగా చెప్పవచ్చు.
నాగవంశీ నిర్మాతగా విజయ్ దేవరకొండ 12వ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. గౌతమ్ తిన్ననూరి సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. ఆకట్టుకునే కంటెంట్ తో సినిమాలు తెరకెక్కిస్తుంటాడు ఈ యంగ్ డైరెక్టర్. ఇక ఇప్పుడు విజయ్ తోనూ అలాంటి స్టోరీనే తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాలో విజయ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తాడని తెలుస్తుంది. తాజాగా మహా కుంభమేళలో ప్రత్యక్షమయ్యాడు విజయ్ దేవరకొండ. దాంతో విజయ్ న్యూ లుక్ వైరల్ అయ్యింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com